మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

సెప్టెంబరు, 2026 సంపుటి 16 , సంచిక 4

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



SATTVA TRUST, IT'S WHAT WE BUILD.

SATTVA TRUST, IT'S WHAT WE BUILD.




RERA APPROVED | sales.hyd@sattvagroup.in

CREDAI HYDERABAD

A CRISIL 'AA' stable rated company founding member IGBC

An ICRA 'AA' stable rated company ISO 9001, 14001 & 18001 certified

Corporate Office: Sattva Group, Sattva Windsor, No. 3, Ulsoor Road, Bengaluru - 560 042, Karnataka, India. | Toll-Free Number 1800 121 33 44

Bengaluru | Hyderabad | Mumbai | Pune | Kolkata Chennai | Goa | Coimbatore

Disclaimer: The creative is purely conceptual in nature and is by no means a legal offering. The promoters reserve the right to change, delete or add any features, specifications mentioned herein. Terms and conditions apply.


www.sattvagroup.com
SATTVA
TRUST, IT'S WHAT WE BUILD.
EXPERIENCE LIFE
AT ITS MOST ELEVATED
9.5 ACRES EXPANSIVE PROJECT
AVAIL SPECIAL
NRI
BENEFITS
*Artistic impression
SATTVA
LAKERIDGE
Neopolis, Kokapet
RERA Number: P02400006230, P02400006231
6 towers I G+37 floors I 3, 4 & 5 BHK residences | 2744 to 5472 sq ft units
Enquire now:
*T&Cs apply.
CREDAI HYDERABAD
A CRISIL 'AA' stable rated company founding member - IGBC
An ICRA 'AA' stable rated company ISO 9001, 14001 and 18001 certified
Corporate Office: Sattva Group, Sattva Windsor, No.3, Ulsoor Road, Bengaluru - 560 042, Karnataka, India
Toll Free Number: 1800 121 33 44
Bengaluru I Hyderabad I Mumbai I Pune I Kolkata I Chennai I Goa I Coimbatore
Disclaimer: The creative is purely conceptual in nature and is by no means a legal offering. The promoters reserve the right to change, delete or add any features, specifications mentioned herein. Terms and conditions apply.
+91 73381 77799
sales.hyd@sattvagroup.in

మహా సిటీ
# నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
సెప్టెంబరు, 2026 సంపుటి 16 , సంచిక 4
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

Happy Janmashtami

వినాయక చవితి శుభాకాంక్షలు



ప్రధాని మోదీ విదేశీ పర్యటన విజయవంతం ఉజ్బెకిస్థాన్...కిర్గిజిస్థాన్‌లలో మోదీకి ఘన స్వాగతం 4వ పేజీలో...




'తెలంగాణ రైజింగ్' లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్యం కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 7వపేజీలో...




విదేశాల్లో ఎంత ఎదిగినా 'తెలుగు మూలాలు' మరవద్దు ఆసియా పసిఫిక్ తెలుగు ఫెడరేషన్ (APTF) సదస్సులో మంత్రి కొండపల్లి 9వ పేజీలో...




వాషింగ్టన్ డిసిలో 'మహిళల జ్ఞాపకాల వేడుక' ఘనంగా మహిళల ప్రత్యేక కార్యక్రమము 13వ పేజీలో...



నాని పారడైజ్ రిలీజ్ క్రేజీ... 17 వ పేజీలో...



లండన్‌లో ఘనంగా భారతీయ చేనేత దినోత్సవం.. సంప్రదాయ చీర కట్టులో మెరిసిన మహిళలు 15వ పేజీలో...

నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's

# ప్రధాని మోదీ విదేశీ పర్యటన విజయవంతం ఉజ్బెకిస్థాన్...కిర్గిజిస్థాన్‌లలో మోదీకి ఘన స్వాగతం





భారత ప్రధాని నరేంద్రమోదీ విదేశీ పర్యటనలో భాగంగా ఇటీవల ఉజ్బెకిస్థాన్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఉజ్బెకిస్తాన్ దేశ అత్యున్నత పురస్కారమైన " ఆర్డర్ ఆఫ్ ఒలియ్ దురజాలీ దోస్లిక్ ను మోదీకి ప్రధానం చేశారు. దేశ అధ్యక్షుడు మిర్జియో స్వయంగా ఈ పురస్కారాన్ని మోదీకి అందజేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఈ పురస్కారాన్ని భారత్- ఉ జ్బెకిస్తాన్ శాశ్వత బంధానికి అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాష్కెంట్‌లో 'యోగా ఫెడరేషన్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్' నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. ఉజ్బెకిస్థాన్‌లో యోగాకు విశేష ఆదరణ లభిస్తోందని, ప్రజలను యోగాతో అనుసంధానం చేసినందుకు అక్కడి అధ్యక్షుడికి ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. యోగా ద్వారా ఇరు దేశాల సంబంధాలు సరికొత్త స్థాయికి చేరుకుంటాయని, ప్రజల మధ్య స్నేహం మరింత బలపడుతుందని అన్నారు. తాష్కెంట్ విమానాశ్రయంలో ప్రధానికి ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్‌కత్ మిర్జియోయెవ్ ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా అధ్యక్ష భవనంలో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్యారంగాల్లో సహకారాన్ని ఇరు దేశాధినేతలు సమీక్షించారు. మోదీ రాక సందర్భంగా తాష్కెంట్‌లోని ప్రముఖ హోటల్ హిల్టన్‌తో పాటు చారిత్రక కట్టడాలను భారత త్రివర్ణ పతాక కాంతులతో ముస్తాబు చేశారు. అక్కడి 16 వేల మందికి పైగా భారతీయ విద్యార్థులు, ప్రవాసులు మోదీకి ఘన స్వాగతం పలికారు.



ఉగ్రవాదంపై పోరులో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగించారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదానికి అందుతున్న ఆర్థిక వనరులు, రిక్రూట్‌మెంట్లు, మత ఛాందసవాదం, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే సురక్షిత స్థావరాలు వంటి యావత్ ఉగ్ర వ్యవస్థను పూర్తిగా సమూలంగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలన్నీ ఒకే గొంతుకతో మాట్లాడాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. యుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం దొరకదని, ఏ వివాదమైనా చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కారం కావాలని అన్నారు. అంతకుముందు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా భేటీ అయిన సందర్భంగా ప్రధాని మోదీ ఉక్రెయిన్ అంశాన్ని ప్రస్తావించారు. శాంతి స్థాపన కోసం జరిగే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రతి యుద్ధ దినం మానవాళిని వెనక్కి నెడుతుందని, శాంతి వైపు వేసే ప్రతి అడుగు కొత్త ఆశను నింపుతుందని పేర్కొన్నారు. అంతం లేని యుద్ధాల నుంచి బయటపడి శాంతి దిశగా పయనించాల్సిన అవసరం ఉందని, గాంధీ, బుద్ధుడు నడయాడిన భారత గడ్డ శాంతి సందేశాన్నే ప్రపంచానికి అందిస్తుందని మోదీ అన్నారు.



రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో పాటు అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో మోదీ-పుతిన్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. 2001లో చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గిజిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌లతో ప్రారంభమైన ఎస్‌సీవోలో భారత్, పాకిస్థాన్‌లు 2017లో, ఇరాన్ 2023లో, బెలారస్ 2024లో పూర్తిస్థాయి సభ్యదేశాలుగా చేరాయి.

**ఒకే ఫ్రేమ్‌లో మోదీ, జిన్‌పింగ్, పుతిన్, షరీఫ్**

బిష్కెక్: కిర్గిజిస్తాన్‌లోని బిష్కెక్‌లో 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో కీలక ఘట్టం చోటుచేసుకుంది. ఎస్‌సీఓ అధికారిక గ్రూప్ ఫొటోలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌లు ఒకే ఫ్రేమ్‌లో కనిపించారు. బిష్కెక్‌లోని ఇరిస్ ఓర్డో కాంగ్రెస్ హాల్‌లో జరిగిన సంప్రదాయ 'ఫ్యామిలీ ఫొటోగ్రఫీ' కార్యక్రమంలో నేతలందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. షీ జిన్‌పింగ్, పుతిన్‌లతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆతిథ్య దేశ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ నేతృత్వంలో రౌండ్‌టేబుల్ చర్చలు జరిగాయి. మోదీ, జిన్‌పింగ్, పుతిన్, షరీఫ్‌లతో పాటు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో, కజకిస్తాన్ అధ్యక్షుడు కాసిమ్-జోమార్ట్ తొకాయేవ్, ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షావ్‌కత్ మిర్జియోయెవ్, తజికిస్తాన్ అధ్యక్షుడు ఎమోమాలి రహ్మోన్‌లు హాజరయ్యారు. ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



# GRUH PRAVESH
# INDIA PROPERTY EXPO

FREE Entry & Parking

## USA

Hyderabad | Bangalore | Chennai | Delhi NCR
Mumbai | Pune | Mysore | Mangalore | Vizag | Vijayawada
Kochi | Kozhikode | Alibaug | USA

| Seattle | Santa Clara | Frisco |
|---|---|---|
| Sep 26 & 27 | Oct 3 & 4 | Oct 10 & 11 |

**Apartments | Open Plots | Commercial Spaces**
**Villas | Farm Lands | Independent Houses**



APARNA Lead the future | MY HOME GROUP | ASBL REALTY OF TOMORROW | BRIGADE Building Positive Experiences | MSN REALTY CRAFTING BETTER SPACES | Prestige GROUP Add Prestige to your life | RADHEY | YULA YOU MATTER | HONER HOMES | NAVIN'S The Home Makers Who Care | organo | RUBRICK CONSTRUCTIONS | S-Cube | SUMADHURA | Total Environment Homes | TRIDASA Brightening lives | ICICI Bank

my squarefeet
RIGHT TIME . RIGHT PLACE . RIGHT PRICE

+1 (925) 913-8049
www.mysftindia.com

Register Now

**మహా సిటీ**

RNI APTEL/2010/34498

Voume:16 September : 2026 Issue:4

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44




## ప్రపంచ సుందరిగా జోహీర్రీ మోలా

డొమెనికన్ రిపబ్లిక్‌కు చెందిన జోహీర్రీ మోలా ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్నారు. వియత్నాంలోని న్హా ట్రాంగ్‌లో జరిగిన 73వ ఎడిషన్ మిస్ వరల్డ్ 2026 గ్రాండ్ ఫినాలేలో జోహీర్రీ ప్రథమ స్థానంలో నిలిచి కిరీటాన్ని ఎగరేసుకుపోయారు. 110 దేశాలకు చెందిన సుందరీమణులు పాల్గొన్న ఈ పోటీలో స్పెయిన్ భామ ఎలిజబెత్ రెయిన్స్ మొదటి రన్నరప్‌గా, మలేషియాకు చెందిన తనుసియా శెట్టి రెండో రన్నరప్‌గా నిలిచారు. 2025లో మిస్‌వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్న థాయ్‌లాండ్‌కు చెందిన ఒపల్ సుచతా చువాంగ్ స్రీ, జోహీర్రీకి మిస్‌వరల్డ్ కిరీటం తొడిగారు. కాగా, ఈ పోటీల్లో భారత్ నుంచి ప్రాతినిధ్యం వహించిన మధ్యప్రదేశ్ ఉజ్జయినీకి చెందిన నటి, మిస్ ఇండియా వరల్డ్ 2024 నికితా పోర్వల్ టాప్-40 ఫైనలిస్ట్‌లలో ఒకరిగా నిలిచారు.



## 'మిస్ టీన్ యూఎస్ఏ' (Miss Teen USA 2026)
### విజేతగా భారతీయ అమెరికన్ కిరణ్ రెడ్డి

అమెరికాలోని జార్జియాలో నివాసముంటున్న భారతీయ సంతతికి చెందిన కిరణ్ రెడ్డి (18) ఇటీవల జరిగిన జాతీయ స్థాయి అందాల పోటీల్లో సత్తా చాటారు. ఆగస్టులో ఫ్లోరిడాలోని మియామిలో జరిగిన మిస్ టీన్ యూఎస్ఏ (Miss Teen USA 2026) పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరచి టైటిల్ ని సొంతం చేసుకున్నారు. జూలై లో జరిగిన మిస్ జార్జియా టీన్ యూఎస్ఏ (Miss Georgia Teen USA 2026) పోటీల్లో విజేతగా నిలిచి టైటిల్ దక్కించుకున్న ఆమె. దేశ వ్యాప్తంగా 50 రాష్ట్రాల నుండి వచ్చిన అందాల భామలను వెనక్కు నెట్టి అందాల పోటీల్లో జాతీయ స్థాయి పోటీల్లో టైటిల్ కైవసం చేసుకున్న భారత సంతతి యువతిగా రికార్డు సృష్టించింది. జార్జియా లోని కాఫీ కౌంటీ కి చెందిన కిరణ్ రెడ్డి ఇటీవలే విద్యాభ్యాసం పూర్తిచేశారు. మూడేళ్ల క్రితం స్థానిక కౌంటీ లో అందాల పోటీల్లో పాల్గొనడంతో తన ప్రస్థానం మొదలైంది అని అనతి కాలంలోనే మిస్ జార్జియా టీన్ యూఎస్ఏ గా నిలిచి ఇప్పుడు మిస్ టీన్ యూఎస్ఏ టైటిల్ గెలుచుకుంది. అక్టోబర్ లో కంబోడియా లో జరిగే మిస్ టీన్ యూనివర్స్ (Miss Teen Universe) పోటీల్లో అమెరికా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.





# డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయమైన ప్రాణహిత--చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయమైన ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేసి తెలంగాణ సమాజానికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

డాక్టర్ వైఎస్సార్–డాక్టర్ కేవీపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో నిర్వహించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అవార్డు–2026 ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు.

భారతీయ వ్యవసాయం, ఆహార భద్రత, సుస్థిర అభివృద్ధి, గ్రామీణ జీవనోపాధి రంగాల్లో విశేష కృషి చేస్తున్న ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావు, వివేక్ వెంకటస్వామి, ఎంపీ జైరాం రమేష్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్, కేవీపీ ఫౌండేషన్ అధ్యక్షులు కేవీపీ రామచందర్ రావుతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






తెలంగాణలో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి వైఎస్సార్ ఆశయమైన ప్రాణహిత, ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటించారు.

నిరుపేదలు, రైతుల కష్టాలను తెలుసుకోవడానికి 2003లో ఎర్రటి ఎండలో ప్రజాప్రస్థానం పేరిట డాక్టర్ వైఎస్సార్ చేపట్టిన పాదయాత్రను ముఖ్యమంత్రి గుర్తుచేస్తూ, రైతుల ఆత్మగౌరవం పెంచడానికి ఉచితంగా కరెంట్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారని అన్నారు.అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్సార్ అని గుర్తుచేశారు. ఆనాడు రూ. 1300 కోట్ల విద్యుత్ బకాయిలను రద్దు చేయడం, రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయడం వంటి చర్యలతో డాక్టర్ వైఎస్సార్ రైతుల గుండెల్లో రారాజుగా నిలిచారని పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ చివరి కోరిక నెరవేర్చడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా పంపిణీ (PDS) విధానాన్ని విధానంలో

పేదవారికి బియ్యం, గోధుమలు, ఇతర వస్తువులను అందించారని, ఈరోజు తెలంగాణలో 3.40 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామంటే ఆనాడు కాంగ్రెస్ ప్రారంభించిన పీడీఎస్ విధానం వల్లే సాధ్యమైందని ముఖ్యమంత్రి వివరించారు.

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద టాటా గ్రూప్ AI డేటా సెంటర్ క్యాంపస్

టాటా గ్రూప్‌కు చెందిన TCS Hyper Vault హైదరాబాద్‌లో భారతదేశంలోనే అతిపెద్ద AI డేటా సెంటర్ క్యాంపస్‌ను నిర్మించనుంది. తెలంగాణకు ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఏర్పాటు కానుండటం, ప్రపంచ ఏఐ మ్యాప్‌లో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లే చారిత్రాత్మక పరిణామమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఆజా అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ చేపట్టనున్న ఈ భారీ ప్రాజెక్టుతో ఎఎఎవతీఘ్మిఎ గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా ఎదగడంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని చెప్పారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రితో టీసీఎస్ ప్రతినిధుల బృందం సమావేశమైంది. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి కోమటిరెడ్డివెంకటరెడ్డి, అడ్లూరి పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె. కృతివాసన్, సీఓఓ ఆర్తి సుబ్రమణియన్, హైపర్ వాల్ట్ ప్రెసిడెంట్ వి. రాజన్న , హైపర్ వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా, అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు పాల్గొన్నారు.

ఏఐ మోడల్స్, కంప్యూటింగ్ సామర్థ్యం భవిష్యత్తులో కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్న నేపథ్యంలో, ఆ స్థాయి కంప్యూటింగ్ సామర్థ్యం తెలంగాణలోనే అందుబాటులో ఉండటం రాష్ట్రానికి గొప్ప ప్రయోజనమని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణకే కాకుండా దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు అని పేర్కొన్నారు. Telangana Rising 2047 లో భాగంగా రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్య సాధనలో ఈ ప్రాజెక్టు కీలక ముందడుగు అవుతుందని చెప్పారు.





# 'తెలంగాణ రైజింగ్' లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్యం కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

లండన్: తెలంగాణలో విద్యా కార్యక్రమాలు పెద్ద ఎత్తున విస్తరించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంలో శుక్రవారం 900 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించింది.తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య అవకాశాలు, రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు కల్పించే అంశాలపై ప్రముఖ విద్యావేత్తలతో విస్తృతంగా చర్చించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లోవాట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ మాయా ట్యూడర్, బేలియోల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్' విజన్‌ను వారికి సమగ్రంగా వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికలు, చేపడుతున్న చర్యలను వివరించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తమ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు, ప్రత్యేక పరిశోధన సామర్థ్యాలు, విస్తృతమైన విద్యా వ్యవస్థను హైదరాబాద్‌కు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, తెలంగాణ యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్యా, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు.

# టీటీడి భక్తులకు 'భీమా' సౌకర్యం ... ట్రస్ట్ బోర్డు సమావేశంలో నిర్ణయం



భక్తులు, ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను ఈవో ముద్దాడ రవిచంద్రతో కలిసి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా ఎల్ఐసీ ద్వారా భక్తులకు బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తితిదే అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తోందన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు.. అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించ నున్నట్లు వివరించారు. సెప్టెంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు బీమా సౌకర్యం కల్పించాలని నిర్ణయించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా తిరుమలలో సహజ మరణానికి రూ.2లక్షల బీమా వర్తిస్తుంది. ఈ పథకం కోసం ఎల్ఐసీ సంస్థకు తితిదే నిధుల నుంచి రూ.2.12 కోట్లు చెల్లించేందుకు ఆమోదం తెలిపాం. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు బీమాను రూ.3లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం. సిపిఎస్, ఎన్ పిఎస్ పెన్షనర్లు, వారి కుటుంబాలకు ఇహెచ్ఎఫ్ సౌకర్యం కల్పిస్తూ రూ.2 కోట్ల యాజమాన్య వాటాకు పాలకమండలి అంగీకారం తెలిపింది. శ్రీవారి పోటులో లడ్డూల తయారీని మరింత వేగవంతం చేసేందుకు 400 మంది అదనపు అవుట్‌సోర్సింగ్ వర్కర్ పోస్టుల కోసం ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు పంపుతున్నాం. తితిదేలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న 48 మంది ఉద్యోగుల వేతనాలను పెంచాలని నిర్ణయించాం. నారాయణవనం శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారి పద్మపీఠానికి బంగారు తాపడం ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. చెన్నైలోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభం, బలిపీఠానికి బంగారు తాపడం కోసం రూ.17.05 కోట్లకు పాలకమండలి ఆమోదం తెలిపింది" అని బీఆర్ నాయుడు వెల్లడించారు.

# అమెరికాలోని డల్లాస్ నగరంలో 'మహాత్మా గాంధీ స్మారకం' వద్ద ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అమెరికా లోని డల్లాస్ నగరంలో మహాత్మా గాంధీ స్మారకం వద్ద భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 'హర్ ఘర్ తిరంగా' నినాదంతో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ కార్యదర్శి రావు కల్వల స్వాగత శుభాకాంక్షలతో వేడుకలు ప్రారంభించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. తోటకూర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మాగాంధీ, నెహ్రూ, నేతాజి, వల్లభాయ్ పటేల్, వీర్ సావర్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, భగత్ సింగ్ వంటి సమర యోధులను వారి త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇర్వింగ్ నగర మేయర్ యల్ జపంటా మాట్లాడుతూ రెండు ప్రజాస్వామ్య దేశాలైన అమెరికా భారత్ మధ్య దృఢమైన సంబంధాలు నెలకోల్పడానికి ప్రవాస భారతీయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. భారత జాతీయ గీతం తో పాటు అమెరికా జాతీయ గీతం కూడా ఆలపించడం బాగుందని అన్నారు. ఆత్మీయ అతిథిగా హాజరైన ప్రముఖ కవి సినీ గేయ రచయిత జొన్న విత్తుల రామలింగేశ్వరరావు త్రివర్ణ పతాకంపై పద్యము శ్రావ్యం గా వినిపించారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రముఖ సంఘ సేవకులు వామరాజు సత్య మూర్తి ప్రవాస భారతీయులందరికీ 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో దేశ రక్షణలో సైనికులుగా సేవలు అందించి అమెరికాలో స్థిరపడ్డ కల్నల్ రకేష్ శర్మ, కల్నల్ హర విందర్ బింద్రాలను , కొలంబియా నిర్వహించిన చెస్ పోటీల్లో సత్తాచాటిన సరయు తలపనేని లను ఇర్వింగ్ నగర మేయర్ యల్ జపంటా, డా. తోటకూర ప్రసాద్ , ఇతర అతిదులు ఘనంగా సన్మానించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ కో చైర్మన్ తాయబ్ కుండావాలా, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ , చిన సత్యం వీర్నపు, సేవలను కొనియాడారు. బోర్డు సభ్యులు కలై, మురళి వెన్నము, రాజేంద్ర వంకావాల, మూర్తుజ, తిరుమల్ రెడ్డి, అనంత మల్లవరపు , తో పాటు యంవిల్ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. అరవింద్ రావు, ప్రవాస భారతీయులు ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఇండియా టుడే రెస్టారెంట్ వారు అందరికీ అల్పాహారం అందజేశారు.



# విదేశాల్లో ఎంత ఎదిగినా 'తెలుగు మూలాలు' మరవద్దు ఆసియా పసిఫిక్ తెలుగు ఫెడరేషన్ (APTF) సదస్సులో మంత్రి కొండపల్లి




విదేశాల్లో స్థిరపడి ప్రపంచ స్థాయిలో ఎంత ఎదిగినా, ప్రవాస తెలుగువారు తమ మూలాలను, తెలుగు భాషా సంస్కృతులను మరువవద్దని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. మలేషియాలోని పెనాంగ్‌లో నిర్వహించిన 'ఆసియా పసిఫిక్ తెలుగు ఫెడరేషన్ (ఆప్టాఫ్) కాన్ఫరెన్స్ – 2026' ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, మలేషియా, సింగపూర్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా వంటి అనేక దేశాల్లో ఉన్న తెలుగు సంఘాలను ఒక్కతాటిపైకి తెచ్చేందుకు ఆప్టాఫ్ ఏర్పాటు కావడం ఒక చారిత్రాత్మక ఘట్టమని కొనియాడారు. మన పిల్లలు 'గ్లోబల్ సిటిజన్లు'గా ఎదుగుతూనే తెలుగు జాతిగా ఒక్కటిగా ఉండాలన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర--2047' లక్ష్య సాధనలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. మాతృభూమితో ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని ఇకపై "అభివృద్ధి భాగస్వామ్యం" గా మార్చుకోవాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. ప్రవాసంలో ఉన్న ప్రతి తెలుగు ఇల్లు ఒక చిన్న తెలుగు బడి కావాలని.. యువత కోసం గ్లోబల్ లెవెల్లో మెంటార్‌షిప్, స్టార్టప్ నెట్‌వర్క్‌లను అందుబాటులోకి తేవాలని ఆసియా పసిఫిక్ తెలుగు ఫెడరేషన్ సదస్సులో



మంత్రి ప్రసంగించారు.

ప్రపంచ స్థాయి అనుభవం ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టి, ఇక్కడి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని.. విదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి, వారి నైపుణ్యాలను రాష్ట్ర అభివృద్ధితో అనుసంధానించేందుకు APNRTS ఒక బలమైన వారధిగా పనిచేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

అలాగే యువ మలేషియా తెలుగు కళాకారులు ప్రదర్శించిన ఉత్తరాంధ్ర శైలి కోలాట భజన తనను ఎంతగానో ఆకట్టుకుందని మంత్రి పేర్కొన్నారు. తరాలు మారినా, దశాబ్దాల కిందట విదేశాలకు వలస వెళ్లినా మలేషియాలోని మన ప్రవాస తెలుగు సమాజం మన సాంస్కృతిక వారసత్వాన్ని గుండెల్లో పదిలంగా కాపాడుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

మలేషియా తెలుగు అసోసియేషన్ (TAM - Telugu Association of Malaysia) తన చారిత్రాత్మక 70వ ప్లాటినం వార్షికోత్సవ వేడుకలను 2026 ఆగస్టు 29 మరియు 30 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించింది.

మలేషియాలోని పెనాంగ్ నగరంలో గల పెనాంగ్ వాటర్‌ఫ్రంట్ కన్వెన్షన్ సెంటర్ (PWCC) వేదికగా ఈ వేడుకలు జరిగాయి. ఈ రెండు రోజుల ఉత్సవాలలో భాగంగా మూడు ప్రధాన ఘట్టాలను నిర్వహించారు:

46వ ద్వైవార్షిక ప్రతినిధుల మహాసభ (46th Biennial Delegates Conference): ఆగస్టు 29న మలేషియా వ్యాప్తంగా ఉన్న 30 శాఖల ప్రతినిధులతో ఈ సభ ప్రారంభమైంది. పిపిపి మలేషియా అధ్యక్షుడు డాక్టర్ లోగ బాల మోహన్ దీనిని ప్రారంభించారు.

70వ ప్లాటినం వార్షికోత్సవ వేడుకలు: ఆగస్టు 29 సాయంత్రం జరిగిన ఈ ప్రధాన సాంస్కృతిక వేడుకకు మలేషియా ఉప ప్రధాన మంత్రి డాక్టర్ అహ్మద్ జాహిద్ హమిది ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మొదటి ఆసియా పసిఫిక్ తెలుగు ఫెడరేషన్ కాన్ఫరెన్స్ (1st Asia Pacific Telugu Federation Conference): ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని తెలుగు సమాజాల బంధాన్ని బలోపేతం చేయడానికి ఈ నూతన వేదికను ఇక్కడే ప్రారంభించారు.

మలేషియా తెలుగు సంఘం (TAM) 70వ వార్షికోత్సవ వేడుకల్లో తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలను ప్రోత్సహించే లక్ష్యంతో సింగపూర్ శ్రీ సాంస్కృతిక కళాసారథి బృందం ఈ ప్రతిష్ఠాత్మక వేడుకల్లో పాల్గొంది. వీరితో పాటు ఈ కార్యక్రమంలో స్వరాలయ ఆర్ట్స్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు పాల్గొని, భక్తి రసభరితమైన అన్నమయ్య గీతార్చనను ఆలపించనున్నారు.

ఈ వేడుకలకు వరల్డ్ తెలుగు ఫెడరేషన్ (WTF) అధ్యక్షురాలు డాక్టర్ వి.ఎల్. ఇందిరా దత్ వంటి పలువురు అంతర్జాతీయ ప్రముఖులు హాజరై, మలేషియాలో తెలుగు భాష, సంస్కృతుల




పరిరక్షణకు TAM చేస్తున్న కృషిని అభినందించారు. APTF తాత్కాలిక అధ్యక్షుడు డాక్టర్ వా. వెంకట ప్రతాప్, నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ సత్య సుధాకరన్, తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ శివ సూరియ నారాయణ, టాలీవుడ్ నటుడు, రచయిత తనికెళ్ల భరణి మరియు వివిధ దేశాల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.






Geethika
TS RERA NO.: PO1100005949
SUPADHA
CREATING LANDMARKS
A MORE SPACIOUS
WAY TO LIVE
ULTRA LUXURY 5BHK VILLAS
5 Villas
Per Acre
12 FT
Ceiling Height
6 ACRES
Greenery
344
Units
Italain Marble
Flooring
60+ Acres
Project
HANDOVER
DEC - 2026
*T&C APPLY
MODEL VILLA READY
KOLLUR
2mins From ORR Exit No.2
+91 99899 99853/57
Geethika
DOWNLOAD BROCHURE


SUPADHA
CREATING LANDMARKS
GAMYA
TOGETHERMENT HOMES AT TELLAPUR
98 HOMES PER ACRE
EVERY HOME A CORNER HOME
3 & 4 BHK
2430-3855Sft
2.25 Cr*
Onwards
*T&C APPLY
Unobstructed
Serene Views
Low Density
Living
RERA NO. P01100007536
Temperature
Controlled
Swimming Pool
Aluminum
French Windows
Bio Metric
Smart Door Lock
EV Charging
For Every Flat
TELLAPUR
+91 8879 555 111/222
Scheduled A Virtual Visit Now
DOWNLOAD BROCHURE



## తానా మరియు తామా ఆధ్వర్యంలో అట్లాంటాలో కాన్సుల్ జనరల్ రమేష్ బాబు లక్ష్మణన్‌కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA), మెట్రో అట్లాంటా తెలుగు సంఘం (TAMA) ఆధ్వర్యంలో భారత కాన్సుల్ జనరల్ గా పనిచేసిన రమేష్ బాబు లక్ష్మణన్ వీడ్కోలు సమావేశాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కమ్యూనిటీకి, ముఖ్యంగా తెలుగువాళ్ళకు అందించిన విశిష్టసేవలు, నిరంతర సహకారానికి కృతజ్ఞతగా ప్రత్యేక వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. తానా ఈవిపి శ్రీనివాస్ లావు, తానా పూర్వ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తామా అధ్యక్షురాలు సునీత పొట్నూరి, తానా ఫౌండేషన్ ట్రస్టీ, తామా ఛైర్మన్ మధుకర్ యార్లగడ్డ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు మాట్లాడుతూ, తన మూడేళ్ల పదవీకాలాన్ని, అట్లాంటాలోని భారతీయ సముదాయంతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ తానా వారసత్వాన్ని, అత్యవసర సమయాల్లో ప్రజలకు అండగా నిలిచే 'టీమ్ స్క్వేర' సేవలను ప్రస్తావిస్తూ, అమెరికాలోని భారత కాన్సులేట్లతో టీమ్ స్క్వేర్ వలంటీర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కాన్సులేట్ అధికారయంత్రాంగం సహకారాన్ని అందించాలని కోరారు. మధుకర్ యార్లగడ్డ మాట్లాడుతూ టీమ్ స్క్వేర్ అవసరాలకు తక్షణమే స్పందించే కాన్సులేట్ జనరల్ కార్యాలయ ప్రతినిధి మిని నాయర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సునీత పొట్నూరి మాట్లాడుతూ తామా క్లినిక్ ల్యాబ్ సేవలను ప్రారంభించడంతో పాటు, కాన్సులేట్ రక్తదాన శిబిరాల నిర్వహణలో రమేష్ బాబు చూపిన చొరవను గుర్తుచేసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ లావు, శేఖర్ కొల్లు (తానా ఆరఆర్, తామా సాహిత్య కార్యదర్శి) రమేష్ బాబును ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. స్వల్ప వ్యవధిలోనే ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేసిన తెలుగు సంఘాలకు, ఇతర స్థానిక సంస్థలకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాణి గడ్డం యాంకరింగ్ బాధ్యతలు నిర్వర్తించగా, ప్రవీణ్ పురం, సెలబ్రేషన్స్ బాంక్వెట్ హాల్ (వేదిక) వ్యవహారాలను, నారాయణ పల్లా డిజెను, రాగ వాహిని బృందం-ప్రియ మాధవ్, సందీప్ కోవెల, శరత్ రమేష్ సంగీత కార్యక్రమాలను, భీమాస్ పాకశాల, రెడ్ చిల్లీస్ వారు భోజనాలు అందించారు. సురేష్ కె. వోలా (ఛాయాగ్రహణం) ఈ ఈవెంట్ విజయవంతం కావడానికి సహకరించారు. అట్లాంటా తెలుగుసముదాయం ఐక్యతకు అద్దం పట్టిన ఈ సాయంత్రం ఒక వీడ్కోలు వేడుకగానే కాకుండా, సమష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది. శ్రీ రమేష్ బాబు లక్ష్మణ్ దంపతులకు తానా, తామా సంస్థలు భవిష్యత్తు ప్రయాణంలో మరిన్ని విజయాలు అందాలని ఆకాంక్షించాయి.

## ఫిలడెల్ఫియాలోని కింగ్ ఆఫ్ ప్రష్యాలో తానా(TANA) మిడ్-అట్లాంటిక్ 'విల్ అండ్ ట్రస్ట్ డ్రైవ్' విజయవంతం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో కమ్యూనిటీకి ఉపయోగ పడేలా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 29వ తేదీన ఫిలడెల్ఫియాలోని కింగ్ ఆఫ్ ప్రష్యాలో తానా మిడ్ అట్లాంటిక్ విభాగం ఏర్పాటు చేసిన 'విల్ అండ్ ట్రస్ట్ డ్రైవ్' కార్యక్రమం కూడా విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి 60 మందికి పైగా హాజరై వివరాలను తెలుసుకున్నారు. తానా సభ్యులతో పాటు సభ్యులు కాని వారికి కూడా ఇందులో ప్రవేశాన్ని కల్పించారు. 'చుగ్ ఫైనాన్షియల్ సర్వీసెస' వారు ఉదారంగా ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించడమే కాకుండా, ఉచితంగా తమ 'విల్ అండ్ ట్రస్ట్ డ్రైవ్' ప్లానింగ్ పూర్తి చేసుకునే అవకాశాన్ని కల్పించారని తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు తెలిపారు. ఈ కార్యక్రమంలో విల్ అండ్ ట్రస్ట్ ప్రాముఖ్యతను తెలియజేశారు.



ఈ ఈవెంట్‌ను ఎంతో పక్కాగా ప్లాన్ చేసి, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమర్ధవంతంగా నిర్వహించారు. పాల్గొన్న కుటుంబాలకు ప్రత్యేక సమయ స్లాట్‌లను కేటాయించి, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రక్రియ పూర్తయ్యేలా చూశారు. కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించడంతోపాటు విజయవంతం చేసిన తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ ను తానా బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి అభినందించారు. అలాగే, 'చుగ్ ఫైనాన్షియల్ సర్వీసెస' ద్వారా సమాజానికి నిరంతరం సేవలు అందిస్తూ, ఈ ఈవెంట్‌కు ఉదారంగా స్పాన్సర్‌షిప్ అందించిన సతీష్ నల్లాను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమ విజయానికి విశేష సహకారం మరియు సేవలు అందించిన రంజిత్ మామిడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి మరియు బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు ఈ కార్యక్రమం చక్కగా విజయవంతమయ్యేందుకు మార్గదర్శకత్వం చేశారు.






# వాషింగ్టన్ డిసిలో 'మహిళల జ్ఞాపకాల వేడుక' ఘనంగా మహిళల ప్రత్యేక కార్యక్రమము

అమెరికాలోని వాషింగ్టన్ డిసిలో 'మహిళల జ్ఞాపకాల వేడుక' పేరుతో మహిళల ప్రత్యేక కార్యక్రమము ఎంతో ఉత్సాహహరితంగా సాగింది. జ్ఞాపకాల వేడుక అంటే కేవలం పాత పాటలు, వస్త్రధారణ మాత్రమే కాదు. మన జ్ఞాపకాలు ,సంస్కృతీ విలువలతో ముడిపడిన ఒక అందమైన ప్రయాణం అని GWTCS మాజీ అధ్యక్షురాలు తానా ప్రతినిధి సాయి సుధా పాలడుగు అన్నారు. ఇది కేవలం వినోద కార్యక్రమం కాదు, మన పాత తరం మహానటులు,గాయకులు కళాకారులకు తెలిపే హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు. కృషి, పట్టుదల ప్రతిభ తో కళారంగంలో విశిష్ట స్థానం సంపాదించి, భావితరాలపై చెరగని ముద్ర వేసిన ఆ మహనీయులను మనం ఎప్పటికీ మరువలేము. వారి కళలను గౌరవించడం, వారి స్ఫూర్తిని రేపటి తరాలకు అందించడం" మన అందరి బాధ్యత.

ఈ మహిళల జ్ఞాపకాలు వేడుక కార్యక్రమం ద్వారా మన సంప్రదాయాలు, కళలు, సంగీతము, వస్త్రధారణ కుటుంబ విలువలు వంటి మన మూలాలను మరోసారి స్మరించుకున్నాం. వాటిని గౌరవిస్తూ, పరిరక్షిస్తు భావితరాలు తమ కొత్త ఆలోచనలతో వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మనసారా కోరుకుంటున్నాము. ఈ ఉత్సాహంతో వచ్చే ఏడాది జరిగే తానా మహాసభల్లో పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు, గానం, 'నృత్యం, నటన,నృత్య రూపకల్పన వంటి అనేక కళా ప్రతిభను ప్రదర్శించేందుకు విస్తృత అవకాశాలు కల్పించనున్నాము. తానా (TANA) కేవలం ఒక వేదిక కాదు,మన మూలాలను కాపాడుతూ మన సంస్కృతిని ఘనంగా జరుపుకుంటూ మన ప్రతిభను భావితరాలకు అందించే సజీవమైన కుటుంబం అన్నారు. ఈ కార్యక్రమంలో తానా సాంస్కృతిక బృందం సభ్యులు సుష్మా అమృతలూరి, శ్రీవిద్య సోమ, హరిత వెలగ, నివేదిత , గీత ,శ్రీదేవి, శైలజ,తనూజ, శాంతి, శ్వేత ,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# జార్జియాలోని ఆల్ఫారెట్టాలో తానా, తామా యోగా కార్యక్రమానికి మంచి స్పందన

కమ్యూనిటీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), మెట్రో అట్లాంటా తెలుగు సంఘం (తామా) సంయుక్తంగా ఆగస్టు 9, 2026న జార్జియాలోని ఆల్ఫారెట్టాలో ఉన్న కెటి బాంక్వెట్స్‌లో 'ఉపస్తంభ' యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ యోగా శిక్షకులు, సామాజిక కార్యకర్త శ్రీ కిరణ్ చుక్కపల్లి నేతృత్వం వహించారు. రెండు గంటలపాటు జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 50 మందికిపైగా సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లో శ్రీ కిరణ్ పాల్గొన్న వారికి సూర్య నమస్కారాలు, ఇతర సాంప్రదాయ నమస్కారాలు, అలాగే అన్ని వర్గాల వారికి ఉపయోగపడే వివిధ యోగాసనాలను నేర్పించారు. ప్రత్యేకంగా ప్రాణాయామం, శ్వాసక్రియ పద్ధతులపై దృష్టి సారిస్తూ, వివిధ యోగా భంగిమలతో శ్వాసను ఎలా సమన్వయం చేసుకోవాలో సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి తానా, తామా నాయకులు సహకరించారు.







# అమెరికాలోని మిన్నియాపోలిస్‌లో తానా (TANA) ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాక్ ప్యాక్స్ పంపిణీ

TANA (తానా) ఏభై సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా అమెరికాలోని మినోటా రాష్ట్రం మిన్నియాపోలిస్ బెతూన్ ఎలిమెంటరీ స్కూల్లో 26 –27 విద్యా సంవత్సరం సందర్భంగా తానా నార్త్ సెంట్రల్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాక్ ప్యాక్స్ పంపిణీ చేశారు. Giving back to the community అనే నినాదంతో అమెరికా తెలుగు సంఘం TANA (తానా) అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థులకు తానా నార్త్ సెంట్రల్ రిప్రెసెంటేటివ్ రామ్ వంకిన, ప్రథినిధులు జయరాం నల్లమోతు, అశోక్ సుంకవల్లి, నాగ్ బొల్లు, RK అన్నే, వేదవ్యాస్ అర్వపల్లి, అజయ్ తాళ్లూరి, చంద్ర చెన్నుపాటి బ్యాక్ ప్యాక్స్ అందజేశారు. అమెరికాలోని కమ్యూనిటీకి తమ వంతుగా సేవలందించాలన్న ఉద్దేశంతో తానా అధ్యక్షులు నరెన్ కొడాలి, ఉపాధ్యక్షులు శ్రినివాస్ లావు నాయకత్వంలో తానా ఈ బ్యాక్ ప్యాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తానా ప్రథినిధులు తెలిపారు. తానా నార్త్ సెంట్రల్ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచినందుకు తానా కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని, కోశాధికారి రాజా కసుకుర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# తానా (TANA) ఆధ్వర్యంలో ఛార్లెట్ లో నిర్వహించిన త్రోబాల్, వాలీబాల్ టోర్నమెంట్లకు భారీ స్పందన

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అప్పలాచియాన్ విభాగం ఆధ్వర్యంలో ఛార్లెట్ లో ఆగస్టు 22వ తేదీన పురుషుల వాలీబాల్ టోర్నమెంట్ మరియు మహిళల ఇంటర్నేషనల్ త్రోబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో 325 మంది క్రీడాకారులు, 25 మంది రిఫరీలు పాల్గొన్నారు. చీూఖీ–ూాచీూ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ కు కూడా మంచి స్పందన వచ్చింది. తానా, ఎన్ ఎ ఎఫ్ టీ కలిసి టోర్నమెంట్ నిర్వహించడం ఇది 3వ సారి. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న మహిళా టీమ్ లు చూపిన ప్రతిభ, ఉత్సాహం, స్ఫూర్తి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ రెండు టోర్నమెంట్లకు వచ్చిన ఆదరణ, అభిమానుల ఉత్సాహంపై నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. 50 మంది వలంటీర్లు ఈ టోర్నమెంట్‌ల విజయానికి కృషి చేశారు. తానా జాతీయ నాయకులు ఈ టోర్నమెంట్ కు హాజరుకావడంతోపాటు పోటీలను నిర్వహించిన తానా అప్పలాచియాన్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమం కోసం ఎన్నో గంటలు ప్లానింగ్, కోఆర్డినేషన్, కష్టపడి పనిచేసిన నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, మాధురి ఏలూరి, మరియు రవి (నాని) వడ్లమూడిని పలువురు అభినందించారు. తానా నేషనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీ శివ చావా కార్యక్రమానికి విచ్చేసి, ఈ వేడుకకు మరింత గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ క్రీడా వేడుక విజయవంతం కావడానికి విలువైన సహకారం అందించిన స్పాన్సర్లకు, వలంటీర్లకు తానా అప్పలాచియాన్ టీమ్ ధన్యవాదాలు తెలియజేసింది.









# న్యూజెర్సీలో చిన్నారులకు బ్యాక్‌ప్యాక్‌లు, పాఠశాల సామగ్రి అందజేసిన తానా (TANA)




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA - తానా) సామాజిక సేవలో భాగంగా న్యూజెర్సీలోని పెర్త్ అంబాయ్‌లో ఉన్న రారిటన్ YMCA సెంటర్ ఫర్ సపోర్ట్, సక్సెస్ & ప్రాస్పెరిటీ లో “బ్యాక్‌ప్యాక్ అండ్ స్కూల్ సప్లైస్ డొనేషన్ ప్రోగ్రామ్”ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా అవసరమైన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు 100 బ్యాక్‌ప్యాక్‌లను తానా అందజేసింది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించి వారిలో చదువుపై మరింత ఉత్సాహాన్ని కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తానా కోశాధికారి రాజా కసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక, తానా న్యూజెర్సీ బృంద సభ్యులు, పలువురు తానా యువ వాలంటీర్లు పాల్గొని బ్యాక్‌ప్యాక్‌లు, పాఠశాల సామగ్రిని విద్యార్థులు మరియు వారి కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ, అమెరికాతో పాటు భారతదేశంలోనూ అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడంలో తానా ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.

“అమెరికాలో అయినా, భారతదేశంలో అయినా అవసరంలో ఉన్న సమాజాలకు అండగా నిలవడం తానా ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. విద్యార్థులకు బ్యాక్‌ప్యాక్‌లు, అవసరమైన పాఠశాల సామగ్రి అందించడం చిన్న సహాయంగా కనిపించినా, అది వారిలో కొత్త విద్యా సంవత్సరంపై ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెంచుతుంది. అదే సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలపై పాఠశాల సామగ్రి కొనుగోలు భారాన్ని కొంతవరకు తగ్గిస్తుంది. ఈ చిన్నారులు మరింత ఉత్సాహంతో చదువులో ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం ప్రేరణ కలిగిస్తుందని ఆశిస్తున్నాం,” అని రాజా కసుకుర్తి తెలిపారు. స్థానికంగా అవసరమైన చిన్నారులు, కుటుంబాలను చేరుకునేందుకు తానాకు అవకాశం కల్పించిన రారిటన్ YMCA సెంటర్ ఫర్ సపోర్ట్, సక్సెస్ & ప్రాస్పెరిటీ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన న్యూజెర్సీ బృందాన్ని, నిర్వాహకులను, యువ వాలంటీర్లను తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, న్యూజెర్సీ రీజినల్ రిప్రజెంటేటివ్ సుధీర్ చంద్ నరేపాలెపు, తానా ఫౌండేషన్ కోశాధికారి శ్రీనివాస్ ఒరుగంటి, తానా యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.









# లండన్‌లో ఘనంగా భారతీయ చేనేత దినోత్సవం.. సంప్రదాయ చీర కట్టులో మెరిసిన మహిళలు

భారత జాతీయ చేనేత దినోత్సవం లండన్ లో ఘనంగా జరిగింది. తెలుగు మహిళలు సంప్రదాయ చేనేత చీరలు ధరించి భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, చేనేత కళ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగు లేడీస్ ఇన్ యూకే' అనే ఫేస్ బుక్ గ్రూప్ అడ్మిన్ శ్రీదేవి మేనవల్లి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. యూకే లోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు మహిళలను ఏకతాటిపై తీసుకు రావడం లో ఆమె ముఖ్య పాత్ర పోషించారు. చేనేతను ప్రోత్సాహించడం తో పాటు భారతీయ సంప్రదాయలపై అవగాహన పెంచేల నిర్వహించిన ఈ కార్యక్రమం విదేశాల్లో ఉన్న మహిళలు తమ మూలాలను గుర్తు చేసుకోడానికి గొప్ప అవకాశంగా మారింది. సెంట్రల్ లండన్, బర్మింగ్‌హామ్, మాంచెస్టర్, కోవెంట్రీ ,రగ్బీ ,మిల్టన్ కీన్స్, ఆమర్షమ్, తదితర ప్రాంతాల్లో మహిళలు పాల్గొన్నారు. ఉప్పాడ, పైఠాని,అజ్రఖ్, మంగళగిరి, కాంచీపురం, కోట కాటన్ వంటి విభిన్న రకాల చీరలు ధరించి భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లోని అద్భుత మైన చేనేత కళను ఈ సందర్భంగా ప్రదర్శించారు. చేనేత చీరలు ధరించడం వెనుక కేవలం అందం మాత్రమే కాదు చేనేత కార్మికుల శ్రమ నైపుణ్యం సృజనాత్మక ఉంటాయని పలువురు మహిళలు తెలిపారు. చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయ వృత్తులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. స్థానికంగా తయారయ్యే చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా చేనేత కార్మికులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకలకు యూకే నలు మూలల నుంచి తెలుగు మహిళలు ఉత్సాహం గా పాల్గొని విదేశీ గడ్డపై తమ ఐక్యతను చాటారు.

# అట్టహాసంగా అమెరికాలో 'AIA SWADES 2026' పరేడ్



అమెరికాలోని శాన్ జోస్ లో అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్ (AIA) ఆధ్వర్యంలో భారత్, అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. 'AIA SWADES 2026' పేరుతో బే ఏరియా లో పరేడ్ అట్టహాసంగా సాగింది. సినీ నటి తాప్సీ పన్ను పరేడ్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భారత వైవిధ్యం, వారసత్వం, భారత్ అమెరికా మధ్య స్నేహానికి చిహ్నంగా నిర్వహించిన ఈ పరేడ్ లో 25 వేలకు పైగా ఎన్నారై లు పాల్గొన్నారు. 80 కి పైగా శకటాలు, మార్చింగ్ బృందాలు, 50 కి పైగా భారతీయ అమెరికన్ సంస్థలు పాల్గొన్నాయి. ఈ పరేడ్ లో భారత్ అమెరికా జాతీయ జెండాల ప్రదర్శన ఆకట్టుకుంది.

# దృష్టి సంరక్షణ అవగాహనపై శంకర నేత్రాలయ డెట్రాయిట్ చాప్టర్ ఆధ్వర్యంలో విజయవంతంగా 5K వాక్

మిచిగన్‌లోని శంకర నేత్రాలయ డెట్రాయిట్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక 5ఖ వాక్ కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సభ్యులు, కుటుంబాలు, చిన్నారులు, వాలంటీర్లు, స్పాన్సర్లు మరియు శంకర నేత్రాలయ సేవలకు మద్దతు ఇచ్చే అనేక మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కంటి ఆరోగ్యం మరియు దృష్టి సంరక్షణపై అవగాహన పెంచడంతో పాటు, అవసరమైన వారికి నాణ్యమైన నేత్ర వైద్య సేవలను అందించేందుకు శంకర నేత్రాలయ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ 5ఖ వాక్ కేవలం ఒక నడక కార్యక్రమంగా మాత్రమే కాకుండా, శంకర నేత్రాలయ లక్ష్యాలు, సేవా కార్యక్రమాలు మరియు సామాజిక బాధ్యత గురించి భారతీయ-అమెరికన్ సమాజంలో అవగాహన పెంచే ఒక మంచి వేదికగా కూడా నిలిచింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో శంకర నేత్రాలయ డెట్రాయిట్ చాప్టర్ బృందం ఎంతో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా ప్రతిమ కొడాలి, రమణ ముదిగంటి, విజయ్ పెరుమాళ్ళ, రవి కవుతరపు, వెంకట్ గోటూర్ మరియు త్రిపుర సుందరి భాగవతుల, అలాగే అంకితభావంతో పనిచేసిన వాలంటీర్ల(సాయి గోపిసెట్టి, శిరీషా ఉ ప్పలపాటి, రజని బేతిన, అనిత బొమ్మనవేని) కృషి ప్రశంసనీయం. వారి సమన్వయం, ముందస్తు ప్రణాళిక, నిరంతర కృషి మరియు సమాజంతో ఉన్న బలమైన అనుబంధం ఈ



కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపాయి. ఈ 5ఖ వాక్‌లో పెద్ద సంఖ్యలో కుటుంబాలు, చిన్నారులు మరియు కమ్యూనిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు మెడల్స్ అందజేయడంతో పాటు, కార్యక్రమం విజయానికి విలువైన సహకారం అందించిన వాలంటీర్లు మరియు స్పాన్సర్లను కూడా సత్కరించి, వారి సేవలను అభినందించారు. ఈ 5ఖ వాక్‌ను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరు పాల్గొన్న వారు, వాలంటీర్లు, స్పాన్సర్లు, మద్దతుదారులు మరియు శ్రేయోభిలాషులకు డెట్రాయిట్ చాప్టర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

# తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా తొలి '5K రన్/వాక్'కు విశేష స్పందన




ఒమాహా, నెబ్రాస్కా: తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (టాచీ) ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన '5ఖ రన్/వాక్' కార్యక్రమం విశేష స్పందనతో విజయవంతమైంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు సేవా కార్యక్రమాలకు చేయూతనివ్వాలనే సదుద్దేశంతో ఆగస్టు 30న ఒమాహాలోని చాల్కో హిల్స్ రిక్రియేషన్ ఏరియాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

Stronger Together -- Healthier Together -- Better Together అనే స్ఫూర్తిదాయక నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, కుటుంబాలు కలిపి 200 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం యోగా స్ట్రెచింగ్‌తో ప్రారంభమైన కార్యక్రమం అనంతరం 5ఖ రన్/వాక్ కొనసాగింది. అన్ని వయసుల వారు ఉత్సాహంగా పాల్గొనడంతో చాల్కో హిల్స్ ప్రాంగణం సందడిగా మారింది.

ఈ కార్యక్రమం ద్వారా సమకూరిన నిధులను అమెరికాలో చిన్నారుల అభ్యున్నతికి కృషి చేస్తున్న జశీఎజుశ్రీవ్‌శ్రీఎ ఖ×ణూ సంస్థతో పాటు, భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఇతర మౌలిక అవసరాలకు తోడ్పడే సేవా కార్యక్రమాలకు అందించనున్నారు. స్థానిక సమాజానికి చేయూతనిస్తూనే, మాతృదేశంలోని అవసరమైన వర్గాలకు అండగా నిలవాలన్న సంకల్పం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను చేకూర్చింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. గురుదత్ పెండ్యాల మరియు ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. కాశి మక్కం రన్ ప్రారంభానికి ముందు పాల్గొనేవారిని ఉద్దేశించి స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమమైన వ్యాయామం ప్రాముఖ్యతను వివరిస్తూనే, సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. వారి సందేశాలు పాల్గొన్న వారిలో నూతనోత్సాహాన్ని నింపాయి.

ఈ కార్యక్రమాన్ని కార్యరూపంలోకి తీసుకురావడం నుంచి విజయవంతంగా నిర్వహించడం వరకు శ్రీ తాతారావు కోసూరి మరియు శ్రీ రాజేష్ నాయక్వాడి విశేష కృషి చేశారు. కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు, Completely KIDS సంస్థ మరియు చాల్కో హిల్స్ నిర్వాహకులతో సమన్వయం తదితర బాధ్యతలను సమర్థంగా నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి వీరిద్దరూ చూపిన చొరవ, అంకితభావం, సమన్వయం ప్రత్యేకంగా అభినందనీయం.




# తెలుగు అసోసియేషన్ ఆఫ్ జపాన్ (TAJ) ఆధ్వర్యంలో టోక్యో లోని ఓజిమాలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు





టోక్యో : జపాన్‌లోని తెలుగు సమాజానికి అండగా నిలుస్తున్న తాజ్ (Telugu Association of Japan) ఆధ్వర్యంలో టోక్యోలోని ఓజిమా ప్రాంతంలో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, భారతీయ సంస్కృతి సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలుగు కుటుంబాలతో పాటు స్థానిక జపాన్ ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొని, భారతీయ ఆధ్యాత్మికత, సంస్కృతి మరియు సంప్రదాయాలను ఆసక్తిగా వీక్షించారు. భారతీయులు, జపాన్ స్థానికులు కలిసి పండుగను జరుపుకోవడం రెండు సంస్కృతుల మధ్య స్నేహం, సాంస్కృతిక పరస్పర అవగాహనకు ప్రతీకగా నిలిచింది.

భారతదేశానికి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న టోక్యోలో శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, భజనలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.

"ఎక్కడ ఉన్నా మన సంస్కృతి మనతోనే" అనే భావనతో, జపాన్‌లోని తెలుగు కుటుంబాలు తమ పిల్లలకు భారతీయ సంస్కృతి, ఆచారాలు మరియు సంప్రదాయాలను పరిచయం చేస్తూనే, స్థానిక జపాన్ సమాజంతో కూడా సాంస్కృతిక అనుబంధాలను పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెలుగు సంస్కృతి, భారతీయ సంప్రదాయాలు, జపాన్ స్థానికుల భాగస్వామ్యం, భక్తి మరియు సమాజ ఐక్యత కలగలిసి వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.

కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబాలు, చిన్నారులు, తాజ్ సభ్యులు మరియు జపాన్ స్థానికులు పరస్పరం శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం అందరికీ ప్రసాద వితరణ నిర్వహించారు.

జపాన్‌లో భారతీయ మరియు తెలుగు సంస్కృతిని కొనసాగిస్తూ, జపాన్ సమాజంతో స్నేహపూర్వక సాంస్కృతిక వారధులను నిర్మించడంలో TAJ కీలక పాత్ర పోషిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# విశ్వంభర సినిమా ఎప్పుడు?


టాలీవుడ్ స్టార్ హీరో మెగాస్టార్ చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ సినిమాలలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన మన శంకర్ వరప్రసాద్ గారు సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ తర్వాత ఇప్పుడు అందరి ఫోకస్ విశ్వంభరా మూవీపై పడింది. మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు వశిష్ఠ కాంబినేషన్‌లో తెరకెక్కిన భారీ సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'పై మరోసారి చర్చ మొదలైంది. భారీ అంచనాలతో తెరకెక్కిన ఈ సినిమా విడుదల విషయంలో ఇప్పటికీ స్పష్టత లేకపోవడంతో మెగా అభిమానుల్లో ఆసక్తితో పాటు కొంత అయోమయం కూడా నెలకొంది. ఒకవైపు చిరంజీవి తన తదుపరి ప్రాజెక్టులతో బిజీగా ఉంటే.. మరోవైపు దర్శకుడు వశిష్ఠ కూడా తన కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించారు.

చిరంజీవి–వశిష్ఠ కాంబినేషన్‌లో వచ్చిన 'విశ్వంభర'ను మొదటి నుంచే భారీ స్థాయిలో తెరకెక్కించారు. సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందిన ఈ చిత్రంపై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ఈ సినిమా రిలీజ్ అవుతుందని మొదట్లో అందరూ అనుకున్నారు.. కానీ షూటింగ్ పెండింగ్ ఉండడం వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. దీంతో పాటుగా టీజర్ పై వచ్చిన నెగిటివ్ ప్రచారంతో సినిమా గ్రాఫిక్స్ పై ఫోకస్ పెట్టినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి.. అయితే ఇటీవల రిలీజ్ డేట్ లాక్ చేసినట్లు తెలిసిందే.. అయితే గ్రాఫిక్స్ ఇంకా పెండింగ్ ఉండడంతో సినిమా ఈ ఏడాది వచ్చే అవకాశాలు లేవు అంటూ మరో వార్త ప్రచారంలో ఉంది. మరి అందులో నిజం ఎంత ఉంది..?



# నాని పారడైజ్ రిలీజ్ క్రేజీ...

నేచురల్ స్టార్ నాని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాపై మరో కీలక అప్‌డేట్ వచ్చేసింది. కొంతకాలంగా ఈ సినిమా విడుదల తేదీపై రకరకాల వార్తలు వినిపిస్తుండగా.. తాజాగా వాటన్నింటికీ చెక్ పెడుతూ మూవీ టీమ్ మరోసారి రిలీజ్ డేట్‌ను ఖరారు చేసింది. ముందుగా ప్రకటించినట్టుగానే 2026 సెప్టెంబర్ 24న 'ది ప్యారడైజ్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన 'ఆయా షేర్', 'ఏషనాగుల' పాటలు విశేషంగా ఆకట్టుకోవడంతో ఈ అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన మ్యూజిక్ సినిమాపై ఉన్న క్రేజ్ ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ప్రస్తుతం నడుస్తున్న అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్ చూస్తుంటే.. ఈ సినిమా నాని కెరీర్లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించబోతోందని స్పష్టం అవుతోంది. ఇప్పటికే అమెరికాలో ఈ సినిమాకు సంబంధించిన ప్రీ–సేల్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. బుకింగ్స్ ఓపెన్ అయిన కొద్ది గంటల్లోనే భారీ స్పందన రావడం విశేషంగా మారింది. దీంతో నాని సినిమాపై ఉన్న క్రేజ్ ఏ స్థాయిలో ఉందో మరోసారి స్పష్టమవుతోంది. నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ చిత్రం –ది పారడైజ్–పై ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. 'ది ప్యారడైజ్'కు యూఎస్‌లో ప్రీ–సేల్స్ ప్రారంభం కాగా.. బుకింగ్స్ ఓపెన్ అయిన కొన్ని గంటల్లోనే $100,000 పైగా టికెట్ సేల్స్ నమోదైనట్లు సమాచారం.





# ఆదర్శకుటుంబంలో ఎన్టీఆర్ రోల్ ఏమిటి?

విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ క్రేజీ ప్రాజెక్ట్ ఆదర్శ కుటుంబం. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో నివేతా పేతురాజ్, నారా రోహిత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 2న ప్రేక్షకు ముందుకు తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఆదర్శ కుటుంబం నుంచి రిలీజైన పోస్టర్స్, వీడియోలు సినిమాపై అంచనాలను పెంచేశాయి. సాధారణంగా టాలీవుడ్ లో త్రివిక్రమ్ సినిమాలు చాలా వరకూ వాయిస్ ఓవర్ తో మొదలవుతుంటాయి. 'జల్సా' సినిమాకు మహేష్ బాబు గొంతు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నమే చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆదర్శ కుటుంబం కూడా ఇలానే వాయిస్ ఓవర్ తో మొదలవుతుందని, ఈసారి ఎన్టీఆర్ గొంతు వినిపించబోతోందని టాక్.

సినీరంగంలో ఎన్టీఆర్, త్రివిక్రమ్ మైత్రి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరి కాంబోలో అరవింద సమేత వచ్చింది. సూపర్ హిట్ అయ్యింది. ఇప్పుడు ఓ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేయబోతున్నారు. మరోవైపు సితార నాగవంశీతో కూడా ఎన్టీఆర్‌కు మంచి అనుబంధం ఉంది. ఎన్టీఆర్ అరివీర భయంకర అభిమానుల్లో నాగవంశీ ఒకరు. వార్ 2ని నాగవంశీనే తెలుగులో రిలీజ్ చేశారు. ఎన్టీఆర్ – త్రివిక్రమ్ సినిమాకూ ఆయనే నిర్మాత. సో.. ఆ అనుబంధంతో కూడా ఎన్టీఆర్ ఈ సినిమాకు వాయిస్ ఓవర్ ఇవ్వడానికి రెడీ అయినట్టు సమాచారం. ఎన్టీఆర్ గొంతు గనుక ఈ సినిమాకు యాడ్ అయితే, ఆదర్శ కుటుంబంకి అదే పెద్ద ఎట్రాక్షన్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రంలో కీలక పాత్రల పరిచయంతో పాటు, కథలో ఎంతో కీలకమైన వెంకటేశ్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌కి మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తన పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# రికార్డులు సృష్టిస్తున్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్




భాగ్యనగరం రియల్ ఎస్టేట్ సామ్రాజ్యానికి తిరుగులేదని మరోసారి నిరూపితమైంది. హైదరాబాద్ నగరంలో భూమి బంగారం కంటే వేగంగా విలువను పెంచుకుంటోంది. హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం సృష్టిస్తున్న సంచలనాలు, భూముల ధరలకు ఉన్న డిమాండ్ మరోసారి ఇటీవలి వేలంపాటల ద్వారా వచ్చిన ఆదాయం తెలియజేసింది. నగర పశ్చిమ ప్రాంతంలోని ఐటీ కారిడార్‌లో భూములను దక్కించుకోవడానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి డెవలపర్లు భారీగా పోటీ పడుతున్నారు. హైదరాబాద్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీ)లకు కేరాఫ్ అడ్రస్‌గా మారడం, భవన నిర్మాణాల ఎత్తు ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ)పై ఆంక్షలు లేకపోవడం, గ్రేడ్ ఏ ఆఫీస్ స్థలాలకు విపరీతమైన గిరాకీ ఉండటమే పశ్చిమ హైదరాబాద్‌లో భూముల డిమాండ్‌కు ప్రధాన కారణాలని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఐటీ హబ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మెట్రో రైల్ సదుపాయం, ఔటర్ రింగ్ రోడ్డుకు ఈ ప్రాంతాలు అత్యంత సమీపంలో ఉండటంతో అంతర్జాతీయ కంపెనీలు తమ కార్యాలయాల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నాయి.

ఆగస్ట్ 21న రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ పరిసరాల్లో 5.38 ఎకరాల మల్టీ యూజ్ (వాణిజ్య, నివాస) భూమిని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ఆన్‌లైన్ వేలం వేయగా. ఎకరానికి రూ.264 కోట్లు పలికింది. అలాగే శుక్రవారం (ఆగస్ట్ 28) కూడా ఇక్కడ ఎకరం ధర రికార్డు స్థాయిలో రూ.269 కోట్లు పలికింది. ఇది దేశంలోనే ప్రభుత్వ వేలంలో నమోదైన అత్యధిక రికార్డు ధరల్లో ఒకటిగా నిలిచింది. గతంలో కూడా రాయదుర్గ్ ప్రాంతంలో ప్రభుత్వ భూముల వేలం రికార్డు స్థాయిలో జరిగింది. తాజాగా 5.38 ఎకరాల 2 ప్లాట్ ఎకరాకు రూ.269 కోట్ల ధర పలకడంతో ప్రభుత్వానికి మొత్తం రూ.1,447.22 కోట్ల ఆదాయం వచ్చింది. అంతకుముందు జరిగిన ప్లాట్ వేలంలో ఎకరాకు రూ.264 కోట్ల ధర లభించి, రూ.1,386 కోట్ల ఆదాయం సమకూరింది. దీంతో రెండు వేలాల్లో కలిపి 10.63 ఎకరాల భూమికి రూ.2,833.22 కోట్ల ఆదాయం వచ్చింది. ఎకరాకు సగటున రూ.266.53 కోట్ల ధర రావడం, రిజర్వ్ ధర కంటే 52.3 శాతం అధికంగా ఉండటం విశేషం. ఐటీ, వాణిజ్య రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో రాయదుర్గ్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. భవిష్యత్తులో హైదరాబాద్ మరింతగా అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతంలో భూములకు మంచి విలువ ఉంటుందని పెట్టుబడిదారులు ఇక్కడ భారీగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈ కారణంగానే భూముల ధరలు గణనీయంగా పెరిగాయి.

గ్రేటర్ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో కేపీహెచ్‌బీకి క్రేజ్ ఎలా ఉందో కూడా మరోసారి రుజువైంది. ఇటీవల నిర్వహించిన కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లోని హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలానికి భారీ స్పందన లభించింది. రికార్డు స్థాయి ధరలకు భూములు అమ్ముడయ్యాయి. ఇక్కడ చదరపు గజం భూమి గరిష్టంగా రూ.2.70 లక్షల పలికింది. కెపిహెచ్‌బీ 7వ ఫేజ్‌లోని 16 ఎంఐజీ ఓపెన్ ప్లాట్లకు బుధవారం హౌసింగ్ బోర్డు వేలం నిర్వహించింది. ఈ వేలంలో పాల్గొనేందుకు మొత్తం 19 మంది బిడ్డర్లు పోటీ పడ్డారు.

అధికారుల అంచనాలను మించుతూ వేలంలో కొనుగోలుదారులు పోటీపడి పాట పాడారు. వేలంలో గజానికి కనీస మద్దతు ధర



రూ.1.60 లక్షలుగా నిర్ణయించగా, గరిష్ఠంగా రూ.2.70 లక్షల వరకు ధర వెళ్లింది. మరో ప్లాట్ గజం రూ.2.36 లక్షలకు విక్రయమవ్వగా, రెండు ప్లాట్లు గజానికి రూ.2.06 లక్షల చొప్పున అమ్ముడయ్యాయి.వేలం ముగిసే సమయానికి గజం సగటు ధర రూ.1.79 లక్షలుగా నమోదైంది. ఈ 16 ప్లాట్ల విక్రయం ద్వారా తెలంగాణ హౌసింగ్ బోర్డుకు రూ.47.14 కోట్ల మేర భారీ ఆదాయం సమకూరింది. వేలం ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు తెలిపింది. కేపీహెచ్‌బీ ప్రాంతంలోని ప్లాట్లకు కొనుగోలుదారుల నుంచి ఇప్పటికీ నిరంతర భారీ డిమాండ్ ఉందనడానికి ఈ వేలం ఫలితాలే నిదర్శనమని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతం పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. మీర్‌ఖాన్‌పేట-ముచ్చర్ల గ్రామాల మధ్యలో దాదాపు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణమవుతోంది. దీంతో ఆ ఏరియాలో భూముల ధరలకు ఇప్పుడు రెక్కలు వస్తున్నాయి.

## అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ సదస్సు




ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక ఏడవ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ (IREC)కు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. దేశంలో ఈ అంతర్జాతీయ సదస్సు జరగడం ఇదే ప్రథమం. 2026 సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు హైటెక్స్‌లోని ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ గ్లోబల్ ఈవెంట్‌కు 35కు పైగా దేశాల నుంచి 1500 మందికి పైగా ప్రతినిధులు, పరిశ్రమల అధినేతలు, నిపుణులు హాజరుకానున్నారు. "ది డోర్ టు వాట్ హ్యాపెన్స్ నెక్స్ట్" (భవిష్యత్తుకు తలుపులు) అనే థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో రాబోయే మార్పులు, మారుతున్న ఆర్థిక ప్రాధాన్యతలు, అంతర్జాతీయ పెట్టుబడులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), ప్రాప్‌టెక్, డీప్‌టెక్, సుస్థిర అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ వేదికగా విస్తృతంగా చర్చించనున్నారు. ఈ కార్యక్రమం మూడు ప్రధాన విభాగాల కలయికగా జరగనుంది. ఇందులో అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్‌తో పాటు, ప్రాప్‌టెక్ అండ్ రియల్ ఎస్టేట్ ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో కూడా ఉంటాయి. ఈ సందర్భంగా నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్-ఇండియా (నార్-ఇండియా) ఛైర్మన్ సుమంత్ రెడ్డి ఆరాణి మాట్లాడుతూ, "భారతదేశ డెవలపర్లు, నిపుణులు, ప్రాజెక్టులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేసే స్థాయికి చేరుకున్నాయి" అని అన్నారు. ఈ సదస్సు ఆ స్థాయిని ప్రపంచానికి చాటి చెబుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

SKYMARQ By DSR

HMDA Building Permission 045981/ZOA/R1/U6/HMDA/25052021

TG RERA REGISTRATION No. P02400005887 (www.rera.telangana.gov.in)

DSR




3999 SFT 4999 SFT 5454 SFT

PREMIUM APARTMENTS

POSSESSION BY MARCH 2027

BOOK A SITE VISIT TODAY

90549 54990

Site Address: DSR Skymarq, C932+PX5, Narsingi, Nanakramguda Service Rd, Financial District, Nanakramguda, Telangana 500075

Disclaimer: This advertisement is for marketing purposes only and does not constitute a legal offer.


THE TWINS
BY DSR
HMDA Permission No: 045981/ZOA/R1/U6/HMDA/25052021
TG RERA REGISTRATION No: P02400005887 (www.rera.telangana.gov.in)
DSR
INDIA'S LARGEST
SINGLE FLOOR RESIDENCES
2 TOWERS
44 FLOORS
15,999 SFT RESIDENCES
50,000 SFT CLUBHOUSE
FINANCIAL DISTRICT, NANAKRAMGUDA
Call Now to Schedule Your Site Visit:
+91 90549 54990 | dsrbuilders.in
Disclaimer: This advertisement is for marketing purposes only and does not constitute a legal offer.
SCAN FOR LOCATION